NARAYANA MEDICAL INSTITUTIONS

# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి | చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర | సంపుటి : 04 | సంచిక : 04 | నవంబర్- 2016 | అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి | వెల: అమూల్యం

## పరిశోధనాత్మక వైద్యవిద్యే "నారాయణ" ప్రామాణికం




నారాయణ దంతవైద్య కళాశాల పట్టాల ప్రదానోత్సవ కార్యక్రమంలో డా॥ కామినేని శ్రీనివాస్, డా॥ నారాయణలకు జ్ఞాపికను అందిస్తున్న నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డా॥ పి. సింధూర, దంతవైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా॥ పి. మహేష్, డీన్ డా॥ చిన్నాగిరెడ్డి, డా॥ శ్రీరామ్ సతీష్, డా॥ సుబ్రహ్మణ్యం.

- *ఘనంగా డెంటల్ కాలేజీ గ్రాడ్యుయేషన్ డే*
- *పట్టాలు ప్రదానం చేసిన మంత్రులు*

దేశంలోనే నెల్లూరు నారాయణ వైద్య కళాశాలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని వైద్య ఆరోగ్యశాఖా మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారు వెల్లడించారు. నారాయణ డెంటల్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వైద్య కళాశాల ఆడిటోరియంలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న ప్రైవేటు, ప్రభుత్వ వైద్య కళాశాల కంటే మెరుగైన విద్యా ప్రమాణాలు నారాయణ వైద్య కళాశాలలో ఉన్నాయన్నారు. తొలి పది ర్యాంకులు ఈ కళాశాలకే రావడం ఇందుకు నిదర్శనం అన్నారు. పలు వ్యాధులను త్వరితగతిన నివారించేలా మూలకణాల చికిత్సలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రత్యేక ప్రయోగాలు ఇక్కడ జరుగుతున్నాయన్నారు. వైద్యులు నిత్య విద్యార్థుల్లా ఎప్పటికప్పుడు వృత్తిలో నైపుణ్యతను పెంచుకోవాలన్నారు ప్రపంచ ఆరోగ్యసంస్థ నిబంధనల ప్రకారం ప్రతి 7500 మందికి ఒక దంత వైద్యుడు ఉండాలన్నారు. అయితే గ్రామీణ ప్రాంతాలలో 1.50 లక్షల మందికి ఒక వైద్యుడు మాత్రమే దేశంలో ఉన్నాడని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పీహెచ్‌సీల్లో దంత వైద్యుల నియామకానికి కృషి చేస్తామన్నారు.

(మిగతా 2వ పేజిలో)

## గర్భిణీ స్త్రీలకు ఆర్థికభారం లేని సురక్షిత వైద్యమే లక్ష్యంగా నారాయణ మాతృసేవాపథకం

మాతృత్వం ఒక వరం. దాన్ని గౌరవిస్తోంది నారాయణ ఆస్పత్రి యాజమాన్యం. తల్లులు కాబోయే మహిళలకు అన్ని సేవలు ఉచితంగా అందించడం ద్వారా సామాజిక బాధ్యతను నెరవేరుస్తోంది. వారికి ఉడతాభక్తిగా కొంత సాయాన్ని అందించి మహిళా మూర్తులపై అభిమానాన్ని ప్రకటిస్తోంది. దానికి నారాయణ మాతృ సేవా పథకం అని నామకరణం చేసింది. ఆ పథకానికి అందించే సేవల ద్వారా మాతృమూర్తులపై గౌరవాన్ని చూపుతోంది. నారాయణ ఆస్పత్రి ఇప్పటికే నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా ఎందరో పేద మధ్య తరగతి ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందిస్తోంది. వారి జీవితాల్లో వెలుగులు నింపుతోంది. ఇప్పుడు మాతృ సేవా పథకం ద్వారా ఒక గురుతర బాధ్యతను స్వీకరించింది. పుట్టింట్లో ఆదరణను మించిన ఈ పథకం మహిళలు గర్భం దాల్చిన క్షణం నుంచి పురుడు పోసుకునే వరకు అన్ని రకాల సేవలను ఉచితంగా అందిస్తోంది.

(మిగతా 2వ పేజిలో)



2లో
నారాయణ ఆస్పత్రి బిడ్డ ప్రాణాన్ని కాపాడింది

3లో
అద్భుత వైద్య కేంద్రం నారాయణ స్పెషాలిటీ క్లినిక్స్

4లో
కొత్త బలగం అరుదైన శస్త్ర చికిత్స

5లో
ఎపిలెప్సిపై విద్యార్థులకు అవగాహన
అరుదైన నీటిబుడగల ఆపరేషన్‌తో సాఫీగా శ్వాస

5లో
వైద్య ఆచార్య డా॥ ఎం.వి. నాగభూషణం

# నగరవాసుల ముంగిటకు వచ్చిన నారాయణ స్పెషాలిటీ క్లినిక్స్ అండ్ డయాగ్నస్టిక్స్ సెంటర్ - పొగతోట, నెల్లూరు

వైద్యరంగంలో నారాయణ వైద్య కళాశాల, హాస్పిటల్స్ ది ప్రత్యేక స్థానం. అటువంటి విశిష్ఠ సంస్థ నారాయణ స్పెషాలిటీ క్లినిక్స్ అండ్ డయాగ్నస్టిక్స్ సెంటర్‌ను పొగతోటలో ఇటీవల ప్రారంభించింది. జిల్లాలో నారాయణ మెడికల్ కళాశాల, హాస్పిటల్స్ తెలియనివారు లేరు. అక్కడ వైద్య పరంగా అందని సౌకర్యం లేదు. అయితే కొన్ని ప్రత్యేక కారణాలతో చింతారెడ్డిపాలెం వెళ్లలేని వారికోసం నెల్లూరు నగరంలో మెరుగైన వైద్య సేవలను అందించడానికి ఈ సెంటర్ ప్రారంభమైంది. ఇక్కడ ప్రత్యే కమైన వసతులతో పాటు నిపుణులైన డాక్టర్లు ఉన్నారు. రోగికి ఎటువంటి ఇబ్బంది కలిగినా తమ చికిత్సతో నివారిస్తు న్నారు. నారాయణ ఆస్పత్రి తమ ప్రతిష్ఠకు అనుగుణంగా ఎంపిక చేసిన నిపుణులను ఇక్కడ నియ మించింది. నెల్లూరు నగర ప్రజల కు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు ప్రత్యే కంగా నగరంలోనే ఈ శాఖను ప్రారంభించింది. కార్డియాలజి, న్యూ రాలజి, యూరాలజి, నెఫ్రాలజి, గ్యాస్ట్రో ఎంటరాలజి, న్యూరో సర్జరి, పల్మనాలజి, జనరల్ మెడిసిన్, గైనకాలజి, డెర్మటాలజి, డెంటల్ తదితర విభాగాలకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉన్నారు. వీరు ఎటువంటి చికిత్సలు, శస్త్ర చికిత్సలను అందించనున్నారనే వివరాలను ఇక్కడ పొందుపరిచాం.



డా॥ చంద్రకిరణ్
MBBS., M.S.,
(ఆర్థోపెడిక్స్)

(1) పాలిట్రామా- అనగా వివిధ రకాలైన ఎముకలతో పాటు, పొట్ట, నడుము, వెన్ను ముక, మెదడు, గాయాలు కూడ కలిగి ఉండటం. ఇలాంటి అత్య వసర కేసులు చాలా మంది స్పెషలిస్ట్ డాక్టర్లు, 24 గంటలు అందుబాటులో ఉండటం వల్ల వారికి సరైన సమయంలో మెరుగైన సేవలు. (2) విరిగిన ఎముకలకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో సరికాని వాటికి అపరేషన్. (3)ARTHROS COPY పద్ధతిలో మోకాలు, బుజము నందు గల LIGAMEIVTS, కండరాళ్ళ కి సంబంధించిన సమస్యలకు, 2 సెంటీమీటర్ల కన్న మించకుండ ఒకే గాటులో ఆర్థోస్కోపిక్ విధానంతో ఆపరేషన్. (4) తుంటి, మోకాళ్ళ మార్పిడి అపరేషన్లు. (5)వెన్నుముక సమస్యలు, డిస్క్ విరిగిన వెన్నుకు శస్త్ర చికిత్సలు. (6)చిన్న పిల్లల, విరిగిన ఎముకలు, వంకర కాళ్ళు, వంకర పాదాలు ఇంక పుట్టుకతో వచ్చిన లోపాల సవరణ.





డా॥ ఆర్. అనిల్ రామ్
MBBS., D.Ch.,
(పిడియాట్రిషియన్)

(1) Well baby Check ups అన్ని రకాల టీకాలు.

(2) వైరల్ జ్వరాలు, మలేరి యా, టైఫాయిడ్ జ్వరం, డెంగీ జ్వరాలు, అన్ని రకాల జ్వరాలు, మెదడు వాపు జ్వరాలు.

(3) దగ్గు, న్యుమోనియా, అస్థమా, టీబి. అన్ని రకాల శ్వాసకోస జబ్బులు.

(4)డయోరియా, సివియర్ డీహైడ్రేషన్, యురినరి ట్రాక్ట్ ఇన్‌ఫెక్షన్ (UTI)

(5)చిన్నపిల్లల కిడ్నీలలో వచ్చే Glomenlonephritis, నెఫ్రాటిక్ సిండ్రోమ్ (Nephrotic Syndrome)

(6)పుట్టిన పిల్లలకు Birth as phyxia ఇన్‌ఫెక్షన్లు (Sepsis),RDS బరువు తక్కువ పిల్లలకు ( Low birth weight ) 6నెలలు పూర్తికాని పిల్లల అస్థిరకాల సమస్యలకు ఎన్ఐసియూ సౌకర్యం.

(71) Very high risk cases ట్రీట్‌మెంట్ కోసం New & Picu or Ventilators, CPAP సౌకర్యం.



డా॥ యస్.కె. షబీర్
MBBS., M.S.,
(ఇ.ఎన్.టి. స్పెషలిస్ట్)

(1) వ్యాధి నిర్ధారణ కోసం ఎండోస్కోపి, ఆడియోమెట్రి పరీక్షలు.

(2) ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ. (3) మైక్రోస్కోప్‌తో చెవిలో చీము కారకుండా శస్త్ర చికిత్స.

(4) స్వరపేటిక మైక్రోసర్జరీ

చెవి :

(1) వినికిడి లోపము, చీము/ నీరు కారుట (2) చెవి నొప్పి, చెవిలో శబ్దం (3) కళ్ళు తిరుగుట, (terhso పుట్టుకతో చెవుడు మూగ (4) గులిమి (5) చెవి కమ్మల రంధ్రం

నోరు :

(1) నోటిలో పుండ్లు(అల్సర్) నోటిలో గడ్డలు (2) మింగడానికి ఇబ్బంది, తెరవడానికి ఇబ్బంది. (3) నోటిలో వాసన (4) నత్తిమాట, నాలుక అతుక్కొని ఉండుట (5) నోటి క్యాన్సర్, చిరునాలుక వాపు.

ముక్కు :

(1) ముక్కు బిగుసుకొని ఊపిరి ఆడకపోవుట (2)ముక్కు నుంచి నీరు కారుట, తుమ్ములు(Allergy) (3)ముక్కు నుంచి రక్తం (4)వాసన తెలియక పోవుట, ముక్కు వంకర (5)ముక్కు పుడక రంధ్రం, ముక్కు నుంచి చెడు వాసన (6) ముక్కు దూలము వంకర, ముక్కు క్యాన్సర్ (7)ముక్కులో కండ పెరుగుట (polyp)

గొంతు :

(1)టాన్సిల్స్, అడినాయిడ్స్, ధ్వని మారుట (2)గొంతులో నొప్పి, గొంతు క్యాన్సర్ (3)గొంతుమీద గడ్డలు/ వాపు, గొంతులో నస (4)చేప ముల్లు, చికెన్, ఇరుక్కొనుట. (5)శ్వాస తీసుకొనుట కష్టం, (stridor), మింగడానికి ఇబ్బంది థైరా యిడ్ సమస్యలు, గురక, తల నొప్పి, దగ్గు, మూతి, వంకర పోవుట, (Bells palsy) కంటిలో నీరు కారుటకుDCR ఆపరేషన్.



డా॥ కె. కరుణాకుమార్ రెడ్డి
MBBS., M.S.,
(జనరల్ సర్జన్)

హెర్నియా, హైడ్రోసిల్, లాప్రో స్కోపిక్ సర్జరీస్ (పిత్తాశయంలో రాళ్ళు మొలలు, పిషర్, పిస్టులా, రొమ్ములోనిగడ్డలు, అపెండిసైటిస్) థైరాయిడ్ సర్జరీ, కడుపులోని గడ్డలు, కణుతులు , షుగర్ పేషంట్స్‌కి సంబంధించిన, ఫుట్‌అల్సర్., వెరికోస్ వీన్స్, అన్ని సర్జికల్ ఎమర్జెన్సీలు.



డా॥ పి. రాజేష్ రెడ్డి
MBBS., M.D.,
(పల్మనాలజిస్ట్)

(1) శ్వాసకోశ సంబంధిత వ్యాధులు ఆస్తమా సీవోపీడి (బ్రాంకైటిస్ అలర్జీ) ఆయాసం, దగ్గు, ఛాతి బరువుగా ఉండటం, ఊపిరితిత్తుల మొదలగు పరీక్షలు. రక్తపరీక్షలు, ఎక్స్ రే, అలర్జీ పరీక్షలు, స్పైరోమెట్రి.

(2) దగ్గు, జ్వరము, బరువు తగ్గడం, ఆకలిలేకపోవడం, అలసటగా ఉండడం, క్షయ జబ్బు నివారణ. (గళ్ళపరీక్షలు, మాంటెక్స్ మొదలగు పరీక్షలు.

(3) ఊపిరితిత్తులలో నీరు, చీము, గాలి.

(4) నిమోనియా.

(5) నిద్రలో ఆయాసము, శ్వాస అందకపోవడం.

(6) బ్రాంకోస్కోపి థొరకోస్కోపి, ప్లూరోడెసిస్ వంటి అధునిక చికిత్సలతో పాటు సిటిస్కాన్‌లు గళ్ళపరీక్షలు, రక్తపరీక్షలు, బయాప్సీలు ఇవిడి ట్రీట్‌మెంట్.

(7) ఊపిరితిత్తులలో గడ్డలు మొదలగు వ్యాధులకు నివారించే పరీక్షలు.

## ఎపిలెప్సిపై రెయిన్‌బో స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




జాతీయ ఎపిలెప్సి డే సందర్భం గా నారాయణ హాస్పిటల్స్ న్యూరా లజి విభాగం వారు స్థానిక రెయిన్‌బో స్కూల్ సహకారంతో "ఎపిలెప్సి పై అవగాహన" సదస్సును నిర్వహిం చారు. ఈ సదస్సు రెయిన్‌బో స్కూల్, మాగుంటలేఅవుట్ శాఖలో ఉదయం 10నుంచి 11 వరకు జరిగింది. నారాయణ హాస్పిటల్ న్యూరాలజి విభాగానికి చెందిన ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డా॥ ఎస్.ఎస్ సంపత్ కుమార్ ఎపిలెప్సి ఎందుకు వస్తుంది, ఎలా గుర్తించవచ్చు, ఎలా నివారిం చవచ్చు, వచ్చిన తరువాత దానికి వైద్యం తోపాటు పూర్తిగా నయం చేయడం గురించి వివరంగా తెలిపారు. ఈ సందర్భంగా ఎపిలెప్సి పై అవగాహన కు సంబంధించిన హాండ్‌బుక్‌ను విద్యార్థులందరికి పంపిణీ చేశారు. ఇలాంటి అవగాహన సదస్సుల వల్ల పిల్లల్లో మానసిక స్థైర్యం పెరుగుతుందని, ఇతరులను ఎలా కాపాడాలి, ఎలాంటి ప్రథమ చికిత్సలు చేయాలి అనే అంశాలు తెలుస్తాయని రెయిన్‌బో స్కూల్ డైరెక్టర్ శ్రీమతి పద్మ సుబ్రమణ్యం తెలిపారు. ఈ సదస్సులో పాల్గొని చురుకుగా ప్రశ్నలడిగి, సమాధానాలు చెప్పిన విద్యార్థులను నారాయణ హాస్పిటల్ సీఈవో డా॥ విజయమోహన్ రెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రెయిన్‌బో స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది, నారాయణ హాస్పిటల్ మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణలో ఉచిత సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ చికిత్స శిబిరం అధిక సంఖ్యలో పాల్గొన్న రోగులు




నారాయణ హాస్పిటల్‌లో 21వ తేది నుంచి 26వ తేది వరకు "సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ చికిత్స వారం" నిర్వహించారు. అందరికి అందుబాటులో ఆధునిక వైద్యం అనే నినాదంతో గతంలో నారాయణ ఆస్పత్రి ఎన్నో ఉచిత సూపర్ స్పెషాలిటీ చికిత్స శిబిరాలు నిర్వహించింది. అందరికి వైద్య సేవలు అందించిన నారాయణ హాస్పిటల్స్ ఈ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ చికిత్స శిబిరం నిర్వహించింది. ఈ శిబిరం వారం రోజులపాటు జరిగింది. ఈ శిబిరంలో పిత్తాశయంలో రాళ్లు, క్లోమగ్రంథి సంబంధిత జబ్బులు, కడుపు నొప్పి, కాలేయంలో గడ్డలు, పసిరికలు/కామెర్లు, మలములో రక్తస్రావం కావడం, ఊబకాయం, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ట్రబుల్, రక్తపు వాంతులు, మల ద్వారం క్యాన్సర్, అన్నవాహిక (ఫుడ్‌పైప్) ఉదర సంబంధిత క్యాన్సర్, క్లోమగ్రంథి, లివర్ ట్యూమర్స్, యాసిడ్ తాగడం వల్ల ప్రమాదాలు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, మింగడంలో ఇబ్బంది తదితర లక్షణాలు ఉన్నవారికి హాస్పిటల్ లోని సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజి విభాగంలోని ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌లు డా॥ తిరునావుక్కరసు, డా॥ ప్రేమానంద పట్నాయక్ ల ఆధ్వర్యం లో డాక్టర్ల బృందం రోగులకు సూచనలు సలహాలతో పాటు చికిత్స ను ఉచితంగా అందించారు. ఆపరేషన్ అవసరమైన వారికి ఎన్.టి.ఆర్ వైద్య సేవా పథకం కింద ఉచితంగా చేశారు. స్టేట్ గవర్నమెంట్ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు కూడా ఈ సదుపాయాన్ని EHS పథకం కింద పొందారని హాస్పిటల్ సీఈవో డా॥ సి. విజయమోహన్ రెడ్డి, డా॥ ఎస్.సతీష్ , ఇన్‌ఛార్జ్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాం సతీష్‌లు తెలిపారు.

## అరుదైన నీటిబుడగల ఆపరేషన్‌తో సాఫీగా శ్వాస











...షేక్.షకీల (46) అనే మహిళకు కొన్నేళ్లుగా ముక్కు ద్వారా శ్వాస తగ్గిం ది. పై పెదవి ఎత్తుగా పెరిగింది. నారాయణ హాస్పిటల్ లోని చెవి, ముక్కు, గొంతు వ్యాధుల చికిత్స విభాగంలోని డా॥ జనార్ధన్, డా॥ రమేష్ బాబులను సంప్రదించింది. డాక్టర్లు ఆమెకు అవసరమైన పరీక్షలు, సీటి-స్కాన్ నిర్వహించారు. ఆమెకు ముక్కు, పెదవి మధ్య రెండు వైపులా నీటి బుడగలు (Bilateral Naso Labial Cysts) పెరగడం అనే అరుదైన వ్యాధి దీనికి కారణమని నిర్ధారించారు. ముఖం, ముక్కుపై ఎటువంటి కోత, కుట్టు లేకుండా పై పెదవి కింది మార్గం (Sub labial Approche) ద్వారా రెండు వైపులా ఉండే నీటి బుడగలను విజయవం తంగా తొలగించారు. ఈ కొత్త పద్ధతి లో ఆపరేషన్ వల్ల ముక్కు ద్వారా శ్వాస బాగైంది. పై పెదవిపై మచ్చ లేకుండా ఎత్తును సరిచేశారు. ఆపరేషన్ అనంతరం పేషంట్ ఎంతో సంతోషపడింది. ఎటువంటి ఖర్చు లేదు. ఎటువంటి ఇబ్బం దులు లేకుండా విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించినందుకు డా॥ జనార్ధన్, డా॥ రమేష్ బాబులకు కృతజ్ఞతలు తెలిపింది. ఎటువంటి ఖర్చు లేకుండా చికిత్స అందించి నందుకు నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు చెప్పింది. ఆసుపత్రి ఇన్‌ఛార్జి మెడికల్ సూపరిం టెండెంట్ డా॥ శ్రీరాంసతీష్ మాట్లాడుతూ చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు సంబంధించిన ఎటు వంటి జబ్బులనైనా నయం చేయగల నిపుణుల వైద్య బృందం, అత్యాధునిక పరికరాలు నారాయణ హాస్పి టల్ లో ఉన్నాయని ఎంతటి క్లిష్ట తరమైన జబ్బులనైనా నయం చేయగల్గు తున్నామని తెలిపారు.



డా॥ ఎస్. జనార్ధన్
ప్రొఫెసర్ & హెచ్ఓడి
చెవి,ముక్కు గొంతు వ్యాధుల విభాగం



డా॥ జి. రమేష్ బాబు
అసిస్టెంట్ ప్రొఫెసర్
చెవి,ముక్కు,గొంతు వ్యాధుల విభాగం




# వైద్య ఆచార్య



| | | |
|---|---|---|
| పేరు | : | డా॥ ఎం.వి. నాగభూషణం |
| స్వస్థలం | : | బెంగుళూరు |
| ఎంబీబీఎస్ | : | గవర్నమెంట్ మెడికల్ కాలేజి, బళ్లారి (1975) |
| ఎం.డి | : | కర్నాటక మెడికల్ కాలేజి, హుబ్లీ (1988) |
| ప్రత్యేకతలు | : | షుగర్ వ్యాధి , విష జ్వరాలు |
| అనుభవం | : | అసిస్టెంట్ ప్రొఫెసర్ గా గవర్న మెంట్ మెడికల్ కాలేజి బళ్లారి లో ఎనిమిదేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్ గా గవర్నమెంట్ మెడికల్ కాలేజి (VIMS) బళ్లారి లో నాలుగేళ్లు, ప్రొఫెసర్ గా గవర్నమెంట్ మెడికల్ కాలేజి (VIMS) బళ్లారిలో, PES మెడికల్ కాలేజి, కుప్పంలో పదేళ్లు |
| ప్రస్తుతం | : | జనరల్ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ & హెచ్‌వోడి గా నారాయణ మెడికల్ కాలేజి ఆసుపత్రి, నెల్లూరు లో |
| ప్రచురణ | : | పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో 15 కి పైగా పత్రాలు సమర్పణ |
| ఎగ్జామినర్ గా | : | డా॥ ఎన్.టి.ఆర్ యూనివర్శిటికి, తమిళనాడు, కర్నాటక, మారిషస్,మహారాష్ట్ర లోని వివిధ విశ్వవిద్యాలయాలకు |
| ఆసక్తి | : | షుగర్ వ్యాధి, విషజ్వరాలు , బి.పి |
| సభ్యత్వం | : | IMA, AP I జీవిత కాల సభ్యులు |
| హాబీ | : | పుస్తకాలు చదవడం, సంగీతం, సినిమాలు |
| నినాదం | : | "రోగుల కోసం వైద్య విద్యార్థులు నిజాయితీగా కష్టించాలి" |

# నారాయణ వైద్యశాలలోని విభాగాలు



నారాయణ వైద్యశాలలో ఏ వ్యాధికైనా చికిత్స చేసేందుకు ఒక విభాగం ఉంది. అక్కడ నిపుణులైన వైద్యులు ఉన్నారు. ఆయా విభాగాల వివరాలివి.

పడకలు : 1,280 ప్రత్యేక విభాగాలు : 22

ఇంటెన్సివ్ కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 23

బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,

ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

## స్పెషాలిటీలు

1) సాధారణ వ్యాధులు 2) శస్త్ర చికిత్సలు 3) కీళ్లు, ఎముకల చికిత్స 4) అత్యవసర చికిత్స 5) కాన్పులు మరియు గర్భకోశ వ్యాధులు 6) చిన్నపిల్లల వ్యాధులు 7) కంటి వ్యాధులు 8) శ్వాసకోశ వ్యాధులు 9) చెవి, ముక్కు, గొంతు వ్యాధులు 10) చర్మ వ్యాధులు 11) మానసిక వ్యాధులు 12) దంత వ్యాధులు

## సంప్రదించవలసిన అధికారులు

డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, (డైరెక్టర్),
డాక్టర్ ఎస్. విజయ్‌కుమార్ (కో-ఆర్డినేటర్),
డాక్టర్ విజయమోహన్‌రెడ్డి చెన్నారెడ్డి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)
డాక్టర్ శ్రీరామ్ సతీష్ (ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్)
డాక్టర్ కె.ఎస్.వి.కె. సుబ్బారావు, (హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్),
డాక్టర్ డి. రామ్మోహన్, (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్),
సిహెచ్ భాస్కర్‌రెడ్డి (ఎ.జి.ఎం),

## సూపర్ స్పెషాలిటీలు

1) గుండె సంబంధిత వ్యాధులు 2) గుండె శస్త్రచికిత్సలు 3) మెదడు నరాల చికిత్సలు 4) మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు 5) కిడ్నీ వ్యాధులు, 6) మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స 7) ఎండో క్రైనాలజి 8) ఉదరకోశ వ్యాధులు 9) ఉదరకోశ శస్త్రచికిత్సలు 10) ప్లాస్టిక్ సర్జరి